క్లుప్తంగా

22న పంచాంగ శ్రవణం

రాయదుర్గం: ఉగాది పర్వదినాన్ని పురస్కరిం చుకొని టెలికామ్‌నగర్‌లోని సాయిదత్త గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలను ఈనెల 22వ తేదీన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు నరేందర్‌రెడ్డి, ఆలయ అర్చకులు వీవీఎస్ శర్మ తెలిపారు. ఆలయంలో ఉగాది పర్వదిన పం చాంగ శ్రవణాన్ని రాత్రి 7 గంటలకు నిర్వహిం చనున్నట్లు పేర్కొన్నారు.

ఆకట్టుకున్న అన్నమయ్య కీర్తనలు



కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గరికపాటి నరసింహారావు

మాదాపూర్: మాదాపూర్‌లోని అన్నమయ్యపురం లో అన్నమాచార్య ఆరాధన సందర్భంగా ఆది వారం గరికపాటి నరసింహారావుకు ధర్మబోధ కేసరి బిరుదు పురస్కారం అందించారు. డాక్టర్ శోభరాజు శిష్యులు పాడిన అన్నమయ్య కీర్తనలకు డాక్టర్ గరికపాటి నరసింహారావు వ్యాఖ్యానం అందించారు. 520వ అన్నమయ్య వర్ధంతి సంద ర్భంగా శిష్యులు అన్నమయ్య కీర్తనలను పాడి సందర్శకులను అలరించారు. వీరికి వాయిద్య సహకారాన్ని గురుప్రసాద్, కీబోర్డు జయకుమార్ ఆచార్యులు అందించారు. ఈ కార్యక్రమంలో కళా కారులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

నిజాంపేట్: నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్‌లోని వాసవీ లేఅవుట్‌లో ఆది వారం ప్రతిమ ఆస్పత్రి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు కొనసాగింది. ఈ శిబిరం లో సుమారు 100 మంది పాల్గొన్నారు. వారిని గుండె, కిడ్నీలు, కీళ్ల సంబంధిత, షుగర్, బీపీ, ఇతర సాధారణ పరీక్షలు నిర్వహించి ఉచితం గా మందులు అందజేశారు. ఈ శిబిరంలో డాక్టర్ అశోక్, దుర్గాప్రసాద్, హరీష్, అలీ తది తరులు పాల్గొన్నారు.

సహాయక చర్యల పర్యవేక్షణ

నిజాంపేట్: నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్‌లోని 6వ వార్డులో ఆదివారం కార్పొరేటర్ మార్తా వాణిప్రసాద్ పర్యటిం చారు. శనివారం కురిసిన భారీ వర్షంతో స్థాని కంగా చెట్ల కొమ్మలు విరిగిపోవడంతో పాటు డ్రైనేజీ లైన్ల జామ్, భవనాల సెల్లార్లలో నీళ్లు చేరడంతో మున్సిపల్ సిబ్బందితో పర్యటించి ఆమె సహాయక చర్యలను పర్యవేక్షించారు.

వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన

నిజాంపేట్: నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతిన గర్ 2వ డివిజన్‌లో ఆదివారం వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా జరి గింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలో ఎస్ఆర్ఐ కాలనీ, చందు లేఅవుట్, అపురూప లేఅవుట్ తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానికంగా ఆలయం అందుబాటులోకి రావడంతో చుట్టు పక్కల కాలనీల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు

సుభాష్‌నగర్: లాల్‌సాబ్‌గూడ శ్రీకోటగుట్ట పెద్దమ్మ తల్లిని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు కూన శ్రీశైలంగౌడ్ దర్శించుకు న్నారు. అనంతరం ఆయన స్థానికులు, ఆలయ కమిటీతో కలిసి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ... అమ్మవారి కృపతో ప్రజలం దరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ శ్రీశై లంగౌడ్‌ను శాలువాతో సత్కరించింది. పూజల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు అంజయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి మద్దెల అశోక్‌కుమార్, కోశా ధికారి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, బుచ్చిరెడ్డి సభ్యులు యాదయ్య, బాల చిత్తారి, నగేష్, కృష్ణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం చెప్పాలి

దుండిగల్: గండిమైసమ్మ చౌరస్తాలో ఆదివారం దుండిగల్– గండిమైసమ్మ మండల దళిత హక్కుల పోరాట సమితి మహాసభలు జరి గాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీపీఐ నాయకులు ఏసురత్నం, ఉమా మహేష్ మాట్లాడారు. బీజేపీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే హిందూ మతం పేరుతో ప్రజ లను విడగొడుతోందన్నారు. కార్పొరేట్ శక్తు లకు లబ్ధి చేకూర్చడమే తప్ప దేశానికి చేసిం దేమీ లేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలు బీజేపీకి గుణపాఠం చెప్పా లన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా ఎల్లయ్య, కార్యదర్శిగా శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా రాజు, రమేష్, ప్రసాద్, ఉపాధ్యక్షులుగా రమేష్, సాయి, సలహాదారుడిగా భిక్షపతి తదితరులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు హరినాథ్, రాములు, నర్సయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణలో జాప్యమెందుకో..?



రోడ్డు విస్తరణ చేయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు



రోడ్డుపైనే కార్లు పార్కింగ్ చేసిన దృశ్యం

- ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు, కాలనీ వాసులు
- 120 ఫీట్ల రోడ్డు విస్తరణను పట్టించుకోని అధికారులు

హఫీజ్‌పేట్ : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మంజీరారోడ్డును హఫీజ్‌పేట్ బ్రిడ్జి నుంచి లిం గంపల్లి బీఆర్ గ్యాస్ వరకు విస్తరించాల్సి ఉండే ది. అయితే కొన్ని సంవత్సరాలుగా మంజీరా రోడ్డు 120 అడుగులకు విస్తరణ చేపడుతు న్నామని రోడ్డు ఇరువైపులా మార్కింగ్ ఇచ్చినప్ప టికీ పనులు ముందుకు సాగడం లేదు. విస్తరణ అదిగో.. ఇదిగో అంటూ అధికారులు చెప్పుకొస్తు న్నారే తప్ప రోడ్డు విస్తరణ జరగడం లేదు. నామ మాత్రంగా కొన్ని చోట్ల నాలుగు లేన్ల రోడ్డు పూర్తి చేసినప్పటికీ ఆర్టీసీ కాలనీ వద్ద రాగానే పనులు నిలిచిపోయాయి. ఆర్టీసీ కాలనీకి ఎదురుగా ఉన్న మై హోం జువెల్‌లో వేలాది కుటుంబాలు నివా సముంటున్నాయి. కానీ హఫీజ్‌పేట్ రైల్వే బ్రిడ్జి నుంచి మైహోం జువెల్ అపార్ట్‌మెంట్స్ వరకు మాత్రమే రోడ్డు విస్తరణ చేశారు. పనుల్లో పురోగతి సాధించడం లేదని అధికారులపై పలు కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- ఆర్టీసీ కాలనీ నుంచి గంగారం, చందానగర్, లింగంపల్లి వరకు రోడ్డు విస్తరణ చేపట్టలేదు.
- ఆర్టీసీ కాలనీ నుంచి చందానగర్ వరకు రోడ్డు విస్తరణ అంటూ అధికారులు కొన్ని నెలలు మాత్రం హడావిడి చేశారు. కానీ పనులు మాత్రం ప్రారంభం కాలేదు.
- మైహోం జువెల్ నుంచి హఫీజ్‌పేట్ బ్రిడ్జి వరకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా హఫీజ్‌పేట వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేశారు.
- ప్రతి రోజూ ఐటీ ఉద్యోగులు ఇటు గచ్చిబౌలి, అటు మాదాపూర్ కంపెనీలకు వెళ్ళే ఉద్యో గులు వారి వాహనాలతో ఉదయం, సాయం త్రం సమయాలలో ఆర్టీసీ కాలనీ వద్ద రాగానే తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది.
- ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేం దుకు జీహెచ్ఎంసీ లింక్ రోడ్డు అని చేపడు తుంటే మంజీరా రోడ్డు విస్తరణ మాత్రం గుర్తుకు వస్తలేదాని కాలనీ వాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.
- ఆర్టీసీ కాలనీ వద్ద ఉన్న రోడ్డుపైనే చిరువ్యాపా రుల దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల వాహనాలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

రోడ్డుపైనే పార్కింగ్...

హఫీజ్‌పేట్ నుంచి మైహోం వరకు డబుల్ రోడ్డు ఉన్న ఆర్టీసీ కాలనీ వరకు రాగానే రోడ్డు ఇరుగ్గా ఉండి ఓ పక్క రోడ్డు విస్తరణ కోసం ఖాళీ స్థలంలోనే వాహనాలు పార్కింగ్ చేస్తు న్నారు. రోడ్డుపైనే వాహనాలు నిలపడంతో పాదచారులు ఎప్పుడు ప్రమాదాలు జరుగు తాయో అని భయాందోళన చెందుతున్నారు. దానికి తోడు చిరు వ్యాపారులు తిను బండా రాల దుకాణాలను రోడ్డుపైనే ఏర్పాటు చేసి మరింత ట్రాఫిక్ సమస్యను తెచ్చిపెడు తున్నారు.

అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు..



మంజీరా రోడ్డు విస్తరణలో భాగంగా ఆర్టీసీ కాలనీ ముందు వెంటనే రోడ్డు విస్తరణ చేయాలని అధికారులకు వినతి పత్రాలు అందిం చినా పట్టించుకోవడం లేదు. రోడ్డుపైనే హోర్డిం గ్‌లు, కార్లు పార్కింగ్ చేయడంతో కాలనీ వాసు లకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. దాంతో ట్రాఫిక్ సమస్య కూడా తలెత్తుతోంది.

– శ్రీనివాస్, ఆర్టీసీ కాలనీ

ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించాలి



ఆర్టీసీ కాలనీ వద్ద రోడ్డు విస్తరణ ఎందుకు జరగడం లేదో స్థానిక ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలి. రోజు రోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా లింక్ రోడ్లు ఏర్పాటు చేస్తు న్నారు. కానీ ఆర్టీసీ కాలనీ వద్ద ఇరుకుగా ఉన్న రోడ్డు ఎందుకు పట్టించుకో వడం లేదో అర్థం కావడం లేదు. వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ చేపట్టాలి.

– అనంత్, వాహనదారుడు

పేపర్ లీకేజీపై కాంగ్రెస్ నాయకుల నిరసన



కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

మియాపూర్: మియాపూర్‌లోని బొల్లారం క్రాస్ రోడ్డులో శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులు ఆది వారం పేపర్ లీకేజీపై నిరసన కార్యక్రమాన్ని చేప ట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెరిపెటి జైపాల్ నాయకులతో కలిసి పాల్గొని కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, కేటీఆర్ పాలనలో తెలంగాణలో ఉద్యోగ నియామ కాలు అపహాస్యంగా పరిణమించాయన్నారు. ఉద్యోగ నియమాకాల్లో అడ్డగోలు అవినీతి డబ్బులకు ఉద్యోగాలను అమ్ముకుంటున్నారని ఆరోపించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



బహుమతులు ప్రదానం చేస్తున్న ఏఐఎఫ్‌డీడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుకన్యా తదితరులు

మియాపూర్ : మహిళలు చైతన్యవంతంగా ముం దుకు కదిలినప్పుడే సమాజంలో మార్పు వస్తోందని ఏఐఎఫ్‌డీడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంభం సుకన్యా పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏఐఎఫ్‌డీడబ్ల్యూ ఆధ్వ ర్యంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. స్టాలిన్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళలకు ఆమె బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సుకన్యా మాట్లాడుతూ ప్రస్తుత పురుషాధిపత్య సమాజంలో మహిళలు ఇంక అణిగిమణిగి ఉండా ల్సిన అవసరం లేదని, మారుతున్న పరిణామ క్రమానికి అనుగుణంగా చైతన్యవంతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీడబ్ల్యూ రాష్ట్ర నాయకులు భాగ్యమ్మ, రాణీ, లక్ష్మీ పాల్గొన్నారు.

హైటెక్ సిటీలో టెక్స్ అకాడమీ బ్రాంచ్ ప్రారంభం



సాక్షి,సిటీబ్యూరో : టెక్స్ అకాడమికు చెందిన మరో నూతన బ్రాంచిని ఆదివారం హైటెక్ సిటీ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా అకాడమి మేనే జింగ్ డైరెక్టర్ జహీరుద్దీన్ షేక్ మాట్లాడుతూ టెక్స్ అకాడమిలో డాటా సైన్సు,ఫుల్ స్టాక్ డెవలప్‌మెం ట్, సెల్ ఫోర్స్, డిజిటల్ మార్కెటింగ్ తదితర ట్రెం డింగ్ కోర్సులకు ప్రాక్టికల్ ఓరియంటెడ్ ట్రైనింగ్, ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ట్రైనింగ్‌తో పాటు విద్యార్థులకు పెయిడ్ ఇంటర్న్‌షిప్, జాబ్ అసిస్టెన్స్ , ఫ్రీ జాబ్ రెడీ స్కిల్స్‌పై ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు తెలి పారు. నాణ్యమైన విద్యను అందిస్తూ... విద్యార్థు లకు వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించ డమే సంస్థ ముఖ్యఉద్దేశమన్నారు. ఈ అవకాశన్ని విద్యార్థులు సద్వినియోగ పర్చుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సత్యకిషోర్, రఘువంశీ, భాస్కర్, ప్రతాప్, సిబ్బంది పాల్గొన్నారు.

'మనలో ఐక్యతను చూసి పార్టీలు ప్రాధాన్యమిస్తున్నాయి'



అల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ జలకన్య సర్కిల్‌లోని మన్నే రామకృష్ణయ్య పటేల్ నివాసంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు నిరంజన్ పటేల్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గ్రేటర్ హైదరా బాద్ సీనియర్ సిటిజన్, జీహెచ్ఎంసీ కన్వీనర్ చింత పంటి భూమయ్య, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు ఆకుల వీరస్వామి పాల్గొన్నారు. ఈ సం దర్భంగా మేడ్చల్ బీసీ సంఘం అధ్యక్షుడు, తెలం గాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రంగారెడ్డి జిల్లా కన్వీనర్ తేళ్ల హరికృష్ణ మన్నే రామకృష్ణయ్య పటేల్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భం గా హరికృష్ణ మాట్లాడుతూ... మనలో ఐక్యత పెరిగి నందువల్లే ప్రస్తుత రాజకీయ పార్టీలు కాపు సామాజి కవర్గానికి ప్రాధాన్యం ఇవ్వటం మొదలు పెట్టాయ న్నారు. మనలో ఇంకా ఐక్యతను చాటుకోవటం అవ సరమన్నారు. ప్రస్తుతం బీసీ సామాజికవర్గంలో కాపులు పెద్దన్న పాత్రను పోషిస్తోందన్నారు. ఆ పాత్రను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అంద రిపైనా ఉందన్నారు. మన సామాజిక వర్గానికి విద్యా, వైద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సామా జిక న్యాయం కోసం, ముందు తరాల భవిష్యత్ కోసం ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.

లైన్‌మెన్ మృతికి ఎమ్మెల్యే సంతాపం

ఆల్విన్‌కాలనీ: ఎన్‌టీఆర్‌నగర్‌లో శనివారం రాత్రి విధులు నిర్వర్తిస్తున్న విద్యుత్ శాఖ లైన్ మెన్ నర్సింగ్ ప్రమాదవశాత్తు విద్యుదాఘాతా నికి గురై మృతి చెందడం దురదృష్టకరమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. నర్సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవటం చాలా బాధాకరమని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవం తుడిని ప్రార్థించారు. వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

విద్యుత్ బిల్లుల పరిష్కార వేదికకు స్పందన

చింతల్: రాజీవ్ గృహకల్పలో ఆదివారం నిర్వహించిన విద్యుత్ బిల్లుల పరిష్కార వేది కకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. డీఈ శ్రీనాథ్‌రెడ్డి, ఏడీఈ సత్యనారాయణ, ఏఈఈ రాధాకృష్ణారెడ్డి, జేఏవో జ్యోతి ఆధ్వ ర్యంలో జరిగిన పరిష్కార వేదికలో మొత్తం 68 ఫిర్యాదులు రాగా 39 వినతులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఏడీఈ సత్యనారాయణ మాట్లాడుతూ... విద్యుత్ సమ స్యలను తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరి ష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పేర్కొన్నారు.

శోభకృత్ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

దుండిగల్: శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన శోభకృత్ నామ సంవ త్సర పంచాంగాన్ని ఆదివారం శంభీపూర్‌లో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడు తూ... పంచాంగం ప్రతి ఒక్కరి జీవితాలకు, శుభాశుభ కార్యక్రమాలకు ప్రధానంగా మారింద న్నారు. శ్రీగాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో చక్కటి కార్యక్రమాలు చేపడుతు న్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, సంఘం వ్యవస్థా పక అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్, సల హాదారులు, సీనియర్ రిపోర్టర్ రమేష్ సర్వేపల్లి, ఉపాధ్యక్షులు శ్రీరామశర్మ చక్రధారి, రాంబాబు, సంయుక్త కార్యదర్శులు హరి రాఘవేంద్రశర్మ, సాయిరాం, ప్రచార కార్యదర్శులు శశికుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

జగద్గిరిగుట్ట: కేర్ అండ్ క్యూర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీనివాస్‌నగర్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. కార్పొ రేటర్ జగన్ శిబిరాన్ని ప్రారంభించి మాట్లా డారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను పేద, మధ్య తరగతి వారికి ఎంతగానో ఉపయోగ పడుతాయని అన్నారు. ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసిన కేర్అండ్‌క్యూర్ ఆస్పత్రి వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



పేదల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: పేదల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ విద్యు త్‌నగర్‌కాలనీకి చెందిన రవికుమార్‌కు మెరుగైన వైద్య సేవలకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన ఎల్‌ఓసీని ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నార న్నారు. నిరుపేదలకు వైద్య సేవలు అందించడంలో సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, బీఆ ర్ఎస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌ఓసీ అందిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడి

ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్‌తో నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు టౌన్: బీసీలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. ఆదివారం హైదరాబా ద్‌లోని చంద్రగార్డెన్‌లో నిర్వహించిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో ముదిరాజ్ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్‌ను, బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్‌లో బీసీలకు ప్రాధన్యత ఇస్తున్నారని చెప్పేందుకు బండాప్రకాష్‌ని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ చేయడమే నిదర్శనమ న్నారు. బీసీలకు ఉన్నత పదవులు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే చెల్లిందన్నారు. మూడోసారి కూడా కేసీఆర్‌ని సీఎం చేసేందుకు ప్రతీ ఒక్కరు ఆశ్వీరదిం చాలని ఆయన కోరారు. ఈ సమ్మేళనంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్, ముదిరాజ్ మహాసభ సంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు కోటి అనుషమ్మను, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పులి మామిడి రాజుతో కలసి నీలం మధును అభినందిం చారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ, వరలక్ష్మీ, అల్లుడు, జగన్, నాగేష్, మహేష్, వినోద్, ప్రదీప్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఐడీపీఎల్ ఉద్యోగులకు అండగా ఉంటాం



ఐడీపీఎల్ ఉద్యోగులతో సమావేశమైన ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందగౌడ్



కూకట్‌పల్లి: ఐడీపీఎల్ ఉద్యోగుల ఇళ్లను ఖాళీ చేయాలని కేంద్ర ప్రభుత్వ అధికారులు నోటీసులు జారీ చేసిన సందర్భంగా వారు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్‌లను ఆశ్రయించారు. ఈ సందర్భం గా ఆదివారం ఐడీపీఎల్ ఉద్యోగులతో వారు సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం మాట్లాడుతూ... 40 సంవత్సరాలుగా నివసిస్తున్న ఉద్యోగులను ఖాళీ చేయించటం బాధా కరమని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వా నికి ఎదురొడ్డి నిలుస్తామని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఐడీపీఎల్ కం పెనీ దేశానికి సంపదనిచ్చిందని ఎమ్మెల్యే వివేకానం ద గుర్తు చేశారు. ప్రభుత్వ భూములు, కంపెనీలను అమ్మకానికి పెట్టి నమ్ముకున్న ఉద్యోగులను రోడ్డు మీద పడేస్తున్న బీజేపీ ప్రభుత్వం ఏనాడు ప్రజల పక్షాల ఆలోచించలేదన్నారు. అభివృద్ధి చేసే నాయ కులపై ఈడీ కేసులు, కేంద్ర ప్రభుత్వ రంగాలతో దాడులు చేసి బెదిరించే ధోరణితో కేంద్ర ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేస్తూ పరిపాలన సాగిస్తుం దని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఐడీ పీఎల్ ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని ఆల్విన్‌కాలనీ ఫేజ్–2, తులసినగర్, సాయినగర్ రాఘవేంద్ర నగర్ కాలనీల్లో ముంపునకు గురైన ప్రాంతాలను కార్పొ రేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆదివారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అకాల వర్షాలతో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ప్రజలందరూ ఇళ్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఆల్విన్‌కాలనీ ఫేజ్–2లో ఉన్న ఖాళీ స్థలాన్ని పార్కు కోసం వినియోగించాలని సంబం ధిత అధికారులతో చర్చించారు. రోడ్లపై పేరుకుపో యిన మట్టిని, నాలాలోని పూడికను పారిశుద్ధ్య సిబ్బంది తొలగించారు.

క్రైం కార్నర్

వ్యక్తి ఆత్మహత్య

పటాన్‌చెరు టౌన్: మద్యం మత్తులో విషం తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన ఆదివారం అమీన్‌పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ గణేశ్ తెలిపిన మేరకు.. కర్ణాటక రాష్ట్రానికి చెందిన సాయిలు(45), భార్య రామ్‌బాయ్ దంపతులు అమీన్‌పూర్ పరిధిలోని హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీలో నివాసం ఉంటు న్నారు. సాయిలు వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. మద్యానికి బానిసైన సాయిలు పనిచేయకుండా తిరు గుతున్నాడు. తాగొచ్చి భార్య, పిల్లలతో గొడవపడే వాడు. ఈ క్రమంలో పనిఉందని ఈనెల 17న ఇంటి నుంచి వెళ్లి తిరిగి 18వ తేదీ మధ్యాహ్నం మద్యం మత్తులో వచ్చాడు. వెంట తెచ్చుకున్న గుర్తుతెలియని విషం తాగడంతో గమనించిన భార్య అతడిని చికిత్స కోసం మదీనగూడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లింది, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృ తిచెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీ సులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతున్న వృద్ధుడి మృతి

పటాన్‌చెరు టౌన్: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఓ వృద్ధుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెం దాడు. ఈ సంఘటన పటాన్‌చెరు పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ దుర్గయ్య తెలి పిన మేరకు.. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మం డలం మారేపల్లి గ్రామానికి చెందిన నర్సింలు గౌడ్ (60) శనివారం ఉదయం బస్సులో పటాన్‌చెరు వచ్చాడు. బస్టాండ్‌లో బస్సు దిగి నడుచుకుంటూ రేణుకా ఎల్లమ్మ దేవాలయం వెనుక ఉన్న ఈదుళ్ల వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో పటాన్‌చెరు పాత మార్కెట్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు చికిత్స కోసం వెంటనే బీరంగూడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు అక్కడి నుంచి గాంధీ ఆస్పత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు.